సైదాపురం

కడప-అన్నమయ్య వార్త

తెలుగు దినపత్రిక

శుక్రవారం 14 నవంబర్ 2025

రెవిన్యూ సమస్యలకు తొందరలోనే శాశ్వత పరిష్కారం

చిన్నమండెం నవంబర్ 13 ప్రభాతవార్త:

గురువారం మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు. పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రికి పలువురు నాయకులు దుశలవలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు.

టైక్వాండో పోటీలకు శ్రీ సాయి వికాస్ విద్యార్థులు.

చిట్వేలి, నవంబర్ 13,ప్రభాతవార్త:

రాష్ట్రస్థాయి టైక్వాండోకు ఎంపికైన విద్యార్థులు

రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలకు తమ పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు శ్రీ సాయి వికాస్ కరస్పాండెంట్ తిరుమల రెడ్డయ్య తెలిపారు. గురువారం తాను మాట్లాడుతూ ఈనెల 9న ప్రొద్దుటూరులో నిర్వహించిన సబ్ జూనియర్ బాలుర విభాగంలో అనూస్, గీతేశ్వర్ రెడ్డి, ధవనేశ్వర్ రెడ్డి బంగారు పతకాలు సాధించగా; బాలికల విభాగంలో సుదీప కాంస్య పథకాన్ని సాధించి కాకినాడలో ఈ నెల 14,15,16 న నిర్వహించే రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలకు అర్హత పొందారన్నారు. విద్యార్థులతో పాటు, శిక్షణ ఇచ్చిన ఎస్ వి కే అకాడమీ కోచ్ శివాజీని అభినందించారు. చదువుతోపాటు ఆటల్లో రాణించడం ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని కరస్పాండెంట్ రెడ్డయ్య విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో సహ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంగంపేటలో పనిచేయని పల్వరైజింగ్ మిల్లులకు

ఖనిజం కట్?

- గుట్టు చప్పుడు కాకుండా ఏపీఎండిసి వెరిఫికేషన్
- ఎండికి నివేదిక

మంగంపేటలోని పల్వరైజింగ్ మిల్లు

రాజంపేట, నవంబర్ 13 ప్రభాతవార్త

మంగంపేట బరైటీస్ ప్రాజెక్టులో పనిచేయని పల్వరైజింగ్ మిల్లులకు బరేటిస్ ఖనిజం సరఫరా నిలిపివేస్తారా? అందుకేనా యాజమాన్యం వెరిఫికేషన్ చేయించింది. అసలు ఎందుకు పరిశీలన చేశారు? కొన్ని సంవత్సరాలుగా సంస్థ ఖనిజం సరఫరా చేస్తున్నా ఇప్పుడే ఎందుకు పరిశీలన జరిగింది. ఈ ప్రశ్నలతో మిల్లుల యజమానులు తల పట్టుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే.. రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ గత నెలాఖరున ఓబులవారిపల్లి మండలం బరైటీస్ ప్రాజెక్టులో సంస్థ నుంచి ఖనిజం తీసుకుంటున్న మిల్లుల వివరాలు సేకరించాలని ఆదేశించారు. అందులో ఎన్ని మిల్లులు సంస్థ నుంచి ఖనిజం తీసుకొని మిల్లులోనే క్రషింగ్ చేస్తున్నాయి, ఆ తర్వాత పౌడర్ వికరిస్తున్నాయి,అసలు మిల్లులలో క్రష్ చేయకుండానే నేరుగా విక్రయించి ఆదాయం పొందుతున్నాయని వివరాలు సేకరించాలని ఆదేశించినట్లు సమాచారం. వెరిఫికేషన్ కోసం మైన్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ విభాగం డిప్యూటీ మేనేజర్లను, జియాలజిస్టును సర్వే కోసం నియమించారు. ఈ కమిటీ 91 మిల్లులు పరిశీలించింది. అందులో 55 శాతం మిల్లులు నామమాత్రంగా ఉన్నట్లు సమాచారం. కొన్ని మిల్లులు కేవలం ప్రాసెస్ చేస్తున్నాయి. మెజార్టీ మిల్లుల యజమానులు సంస్థ నుంచి ఖనిజం తీసుకొని అలాగే ఎక్స్పోర్ట్ సంస్థలకు లాభానికి విక్రయి స్తున్నట్లు సమాచారం. ఈ మిల్లులకు ఏ గ్రేడ్ 54,180టన్నులు,బి గ్రేడ్ 1.05 లక్షల టన్నులు, సి గ్రేడ్ 5.05 లక్షల టన్నులు ఖనిజం ఈ ఎడాది ఏప్రిల్ 1 నుంచి అక్టోబర్ 10 వరకు ఏపీఎండిసీ కేటాయించి సరఫరా చేసినట్లు తెలిసింది. ఇందులో కొంతమేరకు ఇంకా మిల్లులోనే నిల్వ ఉన్నట్లు కమిటీ గుర్తించింది. ఏపీఎండీసీతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు పనిచేసే మిల్లులకు మాత్రమే ఖనిజం సంఘరా చేయాలని యాజమాన్యం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. నిబంధనలు పాటించకుండా ఉన్న మిల్లులకు ఖనిజం ఎందుకు సరఫరా చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. దీనివల్ల పెట్టుబడి పెట్టి నడుపుతున్న మిల్లులకు నష్టం వాటిల్లుతున్నట్లు తెలుస్తోంది. ఓఎన్జిసికి కూడా నాణ్యతలేని పౌడర్ను ఎక్కువ మిల్లులు సరఫరా చేస్తున్నట్లు బయటపడింది. ఓ.ఎన్.జి.సికి 4.10 స్పెసిఫిక్ గ్రావిటీతో బరైటీస్ పౌడర్ సరఫరా చేయాల్సి ఉండగా 3.9 నుంచి 3.95 మాత్రమే నాణ్యత ఉన్నట్లు బయటపడింది. కనీస సౌకర్యాలు కూడా లేని మిల్లులు బయటపడ్డాయి. పొల్యూషన్ సర్టిఫికెట్ కూడా లేని మిల్లులు చాలా ఉన్నాయి. నిబంధనల ప్రకారం నడిపే మిల్లుల వారు ఎక్కువ ఖనిజం సరఫరా చేయాలని కోరుతున్నట్లు తెలుస్తుంది. అందరినీ ఒకటే గాటికి కట్టేస్తే ఎలాగని ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో మిల్లులు పరిశీలించిన అధికారులు ఈనెల మొదటి వారంలో ఏపీఎండిసీ ఎండి ప్రవీణ్ కుమార్ కు నివేదిక సమర్పించినట్లు తెలిసింది. ఈ నివేదిక ప్రకారం ఎండి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో సస్పెన్స్గా మారింది.

కిడ్నీ రాకెట్ ఉదంతంపై ప్రభుత్వం సీరియస్

బాధ్యులపై కఠిన చర్యలు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్

మదనపల్లె క్రైమ్, నవంబర్ 13 ప్రభాతవార్త.

మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కిడ్నీ మార్పిడి ఆపరేషన్ ఉదంతంపై రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించారు. గురువారం మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి విచ్చేసిన మంత్రి కిడ్నీ రాకెట్ ఉదంతం పై విలేకరులతో మాట్లాడారు. ఎలాంటి అనుమతులు లేకుండా కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేపట్టి మహిళ ప్రాణాలు పోవడానికి కారణమైన వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. జిల్లా వైద్యాధికారిగా ఉంటూ ఇలాంటి వాటిని అరికట్టాల్సిన ప్రభుత్వ వైద్యుడే నిందితుడిగా ఉండటంపై ఆరా తీస్తున్నామన్నారు. ఇప్పటికే కమిటీని ఏర్పాటు చేసి విచారణ ప్రారంభించామన్నారు. నివేదిక ఆధారంగా ఇందులో బాధ్యులైన ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. ట్రాన్స్ప్లాంటేషన్ ఆర్గాన్స్ అండ్ టిష్యూస్ 1994 యాక్ట్ ప్రకారం కిడ్నీ మార్పిడి చేయాలంటే ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి అన్నారు. మదనపల్లె గ్లోబల్ ఆసుపత్రికి అలాంటి అనుమతులు లేవని, కావున ఈ సమస్యను తేలికగా తీసుకోవడం లేదన్నారు. పోలీసులు సైతం ఇప్పటికే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేశారని, లోతుగా దర్యాప్తు చేస్తున్నారన్నారు. చిత్తూరు డిసిహెచ్ఎస్ ఆధ్వర్యంలో ఓ ప్రత్యేక వైద్యబృందాన్ని ఏర్పాటు చేశామని, ఈ కిడ్నీ రాకెట్ ఉదంతంపై పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టి నివేదిక ఆధారంగా బాధ్యులపై క్రిమినల్ కేసులతో పాటు శాఖపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత స్థాయి కమిటీతో అన్ని ఆసుపత్రులను తనిఖీలు చేపట్టి పకడ్బందీ చర్యలు తీసుకుంటామని మంత్రి సత్య కుమార్ స్పష్టం చేశారు.

యమునా మృతదేహానికి పోస్టుమార్టం పూర్తి

బంధువులకు అప్పగించిన రుయా సిబ్బంది

మదనపల్లె క్రైమ్ నవంబర్ 13 ప్రభాతవార్త.

కిడ్నీ రాకెట్ కారణంగా మృతి చెందిన యమున మృతదేహానికి తిరుపతి రొయ్య ఆసుపత్రిలో ఫారెన్సిక్ వైద్యుల పోస్టుమార్టం పూర్తి చేశారు. మదనపల్లి ఆసుపత్రిలో ఉన్న మృతదేహాన్ని మదనపల్లి ఆసుపత్రిలో ఫోరెన్సిక్ వైద్యులు లేకపోవడంతో తిరుపతి రుయా తరలించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా పోస్టుమార్టం లో మహిళ ఎడమ ప్రక్కన ఉన్న కిడ్నీ లేనట్లు తెలిసింది. అధిక రక్తస్రావం కావడం వల్లే యమునా మృతి చెందినట్లు సమాచారం.

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : మంత్రులు



సమావేశంలో పాల్గొన్న మంత్రులు

మంత్రులను సన్మానిస్తున్న ఛైర్మెన్

మదనపల్లె, నవంబర్ 13 ప్రభాతవార్త :

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మంత్రులు నాదేళ్ళ మనోహర్, సత్యకుమార్యాదవ్, మండిపల్లి రామ్ప్రసాద్రెడ్డిలు తెలిపారు. గురువారం మదనపల్లె వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన ఛైర్మెన్ జంగాల శివరామ్, వైస్ఛైర్మెన్ రామిశెట్టి ఆంజినేయులు, కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారానికి ముగ్గురు మంత్రులు, ఎమ్మెల్యే షాజహాన్బాషాలు ముఖ్య అతిధులుగా విచ్చేశారు. తొలుత రాష్ట్ర రవాణాశాఖామంత్రి మండిపల్లి రామ్ప్రసాద్రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో మూడు పార్టీల కలయిక మరో 20ఏళ్ళపాటు కొనసాగుతుందన్నారు. రాయలసీమకు దాహార్తి తీర్చడానికి గండికోట రిజర్వాయర్ నుంచి రూ.18వందల కోట్లతో జలజీవన్ పథకం కింద నీటిఎద్దడి తీర్చడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మ్యానిఫేస్టు ప్రకారం ప్రతి హామీని నెరవేర్చడం జరిగిందన్నారు. రాజకీయాల నుంచి వైకాపాను తరిమి కొట్టడమే కూటమి లక్ష్యం అన్నారు. ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ ఆసియాఖండంలోనే అతిపెద్ద మార్కెట్యార్డుగా ఉన్న టమోటా మార్కెట్యార్డును రూపురేఖలు మార్చాలన్నారు. టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభించేలా చర్యలు తీసుకొని రైతులను లాభాల బాటలో నడిపించాలన్నారు. మార్కెట్లో జాక్పాట్ విదానాన్ని పూర్తిగా రద్దు చేయాలన్నారు. జగన్ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమిలేదన్నారు. ప్రజల సొమ్ముతో ప్యాలెస్లు కట్టుకొన్నారన్నారు. పులివెందల తప్ప మిగిలిన చోట్ల మెడికల్ కళాశాలలు అన్నీ అసంపూర్తిగానే ఉన్నాయన్నారు. రాష్ట్ర పౌరసరఫరాలశాఖామంత్రి నాదేళ్ళ మనోహర్ మాట్లాడుతూ 4.48కోట్ల మందికి ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతి ఒక్కరూ లబ్ధిపొందుతున్నారన్నారు. మదనపల్లె ప్రాంతం ప్రశాంతతకు చల్లటి వాతావరణానికి ప్రసిద్ధి అన్నారు. ఎంతో చరిత్ర కలిగిన మదనపల్లెలో అనేక ప్రాంతాలు ఉన్నాయన్నారు. రైతులు తీసుకువచ్చే టమోటాకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నో చేస్తోందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు చేసిన 24గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నట్లు తెలిపారు. వైకాపా పాలనలో పౌరసరఫరాలశాఖలో ఎన్నో మోసాలు జరిగాయన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాణ్చే మృతి చెందిన కౌలు రైతులకు రూ.5కోట్లు సొంత నిదులు ఖర్చుచేసి ఆదుకోవడం జరిగిందన్నారు. 17నెలల పాలనలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్, రాష్ట్ర హస్తకళల ఛైర్మెన్ పసుపులేటి హరిప్రసాద్, జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్చౌదరి, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్చినబాబు, బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి, విజయభారతి స్కూల్ సేతు, టౌన్బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్, ఎస్ఎ.మస్తాన్, రాటకొండ గురుప్రసాద్, బర్నేపల్లి రవికుమార్, అజంతుల్లాఖాన్, జనసేనపార్టీ బండి మనోహర్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

అన్యాయం జరిగిన వారికి అండగా ఉంటాం

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం : జగన్ మోహన్ రాజు

ప్రజల వినతులు పరిశీలిస్తున్న జగన్మోహన్ రాజు

రాజంపేట, నవంబర్ 13 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని, ప్రజలకు అండగా నిలవాలని, తాము న్నామంటూ భరోసా ఇచ్చినప్పుడే ప్రజలు వస్తారని టిడిపి అసెంబ్లీ ఇంచార్జ్ చామర్తి జగన్ మోహన్ రాజు అన్నారు. మండల కేంద్రమైన వీరబల్లిలో రెవెన్యూ, పోలీస్, వివిధ శాఖల అధికారులతో కలిసి జగన్మోహన్రాజు ప్రజా దర్బార్ నిర్వహించారు. వైకాపా పాలనలో పెద్ద ఎత్తున భూ కబ్జాలు జరిగినట్లు ఫిర్యాదులు అందాయన్నారు. అన్యాయం జరిగిన వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అధికారులు కూడా సమస్యకు వేగంగా పరిష్కారం చూపాలన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించే బాధ్యత తమదని, ప్రజలందరికీ అండగా నిలుస్తామని చెప్పారు. ప్రజా దర్బార్ కు వచ్చిన వారిలో అధిక శాతం తాము ఎదుర్కొన్న కష్టాలను, న్యాయాలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా దర్బార్ లో చమర్తి ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు.సమస్య తీవ్రతను బట్టి అక్కడి అక్కడే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన చమర్తి మాట్లాడుతూ రోడ్లు, భూ ఆక్రమణలు, భూమి ఆన్లైన్ సమస్యలపై అధికంగా విజ్ఞప్తులు అందుతున్నాయని, గత వైకాపా కనీస వసతులు కల్పించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భాను గోపాల్ రాజు, సింగిల్ విండో చైర్మన్ అమరేశ్వర రాజు,పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు,బూత్ కన్వీనర్లు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలి

బద్వేలు, నవంబర్ 13 (ప్రభాతవార్త):

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త సత్తా చాటేందుకు ముందుకు రావాలని నియోజకవర్గ ఇంచార్జి రితేష్రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని బద్వేలు మున్సిపాలిటీతోపాటు 7 మండలాల అధ్యక్షుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం ఎన్నో కష్టాలు పడి ఒడిదుడుకులు ఎదుర్కొని కార్యకర్తలు నిలబడడం అభినందనీయమన్నారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి కార్యకర్తలు అండగా ఉంటూ వీరారెడ్డి అడుగుజాడలలో నడుస్తూ విజయమ్మ ఆదేశాల ప్రకారం క్రమశిక్షణతో ప్రతి కార్యకర్త పార్టీ కోసం పనిచేశారని కొనియాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తాను చాటి వైసీపీ పార్టీని ఎండగట్టేలా నడుంబిగించి పనిచేయాలని ప్రతి కార్యకర్తకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఇప్పటికే తెలుగుదేశం పార్టీ రెపరెపలాడుతుందని, ఏ ఎన్నికలు వచ్చినా పార్టీకోసం పనిచేసే కార్యకర్త నిజమైన నాయకుడని కొనియాడారు. ఎన్నికైన ఏడు మండలాల అధ్యక్షులు గ్రామాలలో తిరుగుతూ బూత్ కమిటీలు, గ్రామ కమిటీలను కలుపుకుని మండలంలో తెలుగుదేశం పార్టీ ముందుకు తీసుకెళ్లే రీతిలో కృషిచేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో అభివృద్ధి చేశామని, ఇంకా చేయాల్సింది చాలా ఉందన్నారు. అయితే అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా చూడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలా చేసినపుడే ఎన్నికల సమయంలో ప్రజలు పార్టీకి అండగా ఉండేలా అడగవచ్చని ఈ విషయంలో కార్యకర్తలు నాయకులు ముందు ఆలోచనతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్ని ఒడిదొడుకులు వచ్చినప్పటికీ వైఎస్సార్ పార్టీ ఎంత ఇబ్బంది పెట్టిన నాయకులు, కార్యకర్తలు పార్టీకోసం నిలబడి ఈరోజు ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరు కావడం ఎంతోసంతోషకరమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు పార్టీని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కదలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలాల అధ్యక్షులైన బద్వేలు మున్సిపాలిటీ, టీడీపీ అధ్యక్షులుగా గుర్రంపాటి వెంగళరెడ్డి, బద్వేలు మండల పార్టీ అధ్యక్షునిగా బసిరెడ్డి రవికుమారెడ్డి, అట్లూరు మండల పార్టీ అధ్యక్షునిగా పాపుదిప్పు మల్లికార్జునరెడ్డి, గోపవరం మండల పార్టీ అధ్యక్షులుగా సుధాకరెడ్డి, బి.కోడూరు మండల పార్టీ అధ్యక్షులుగా రామచంద్రారెడ్డి, పోరుమామిళ్ల మండల పార్టీ అధ్యక్షులుగా భైరవ ప్రసాద్, కాశినాయన మండల పార్టీ అధ్యక్షులు మురుకూటి రాజారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి, ఏపీఆర్డీసీ డైరెక్టర్ సాధనకారి రంతు, పార్టీ సీనియర్ నాయకులు నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు తక్షణమే న్యాయం చేయాలి : ఎంపి

వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

పులివెందుల నవంబర్ 13 , ప్రభాత వార్త :

బాధిత రైతులకు న్యాయం చేయాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కోరారు. గురువారం సింహాద్రిపురంలోనే పోలీస్ స్టేషన్లో అంకాలమ్మ గూడూరు రైతులతో కలిసి పులివెందుల రూరల్ సీఐ రమణకు వినతి పత్రం అందజేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ బయట మీడియాతో మాట్లాడారు. అంకాలమ్మ గూడూరు రైతు సేవ కేంద్రం అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ రెడ్డి గ్రామంలోని బుడ్డ సెనగ విత్తనాలకు, ఎరువులకు కలిపి లక్షలు వసూలు చేసుకుని పరారయ్యారని, బాధిత రైతులకు న్యాయం చేయడంలో ప్రభుత్వం మీన వేసాలు వేస్తుందన్నారు. పెన్షన్ల సంబంధించి పించన్ దారులకు డబ్బులు చెల్లించారు. బాధిత రైతులకు మాత్రం మూడు వారాలు గడిచినప్పటికీ ఏమాత్రం పట్టించుకో లేదన్నారు. బాధిత రైతులు వారం రోజుల నుంచి పోలీస్ స్టేషన్, వ్యవసాయ శాఖ కార్యాలయం, రాజకీయ నాయకుల దగ్గరికి వెళుతున్నారన్నారు. ఈ విషయంపై రెండుసార్లు జిల్లా ఎస్పీకి విన్నవించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి రికవరీ యాక్ట్ కింద వసూలు చేసి బాధిత రైతులకు న్యాయం చేయాలని కోరారు. రైతులకు న్యాయం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందన్నారు.

నందలూరు రైల్వే సమస్యలు పరిష్కరించండి

దక్షిణ మధ్య రైల్వే సిపిఆర్ఓకు వినతి

నందలూరు,నవంబర్ 13 ప్రభాతవార్త

నందలూరు రైల్వేస్టేషన్లో వివిధ సమస్యలను పరిష్కరించాలని నందలూరు రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ మెంబర్ రాచూరి మురళి దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఏ. శ్రీధర్ ని సికింద్రాబాద్ రైల్వే నిలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాచూరి మురళి మాట్లాడుతూ నందలూరు రైల్వే స్టేషన్కు సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలను చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా వెంకటాద్రి ఎక్స్ప్రెస్, చెన్నై-ముంబై ట్రైన్లను నందలూరులో స్టాపింగ్స్ ఇవ్వవలసినది గా విజ్ఞప్తి చేయడం జరిగిందని అన్నారు. నందలూరు రైల్వే కేంద్రానికి సమీపంలో చెయ్యేరు నది ఉండటం వలన ఇక్కడ శుభ్రమైన నీరు అన్ని కాలాల్లో లభ్యమవుతోందని, అందువలన ట్రైన్లకు వాటరింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలని కోరామన్నారు. నందలూరులో రైల్వేకు చెందిన వందల ఎకరాల స్థలం నిరుపయోగంగా ఉందని, ఆ భూమిని రైల్ ల్యాండ్ డెవలప్మెంట్ అథారిటీ (ఆర్ ఎల్ డి ఏ) పద్ధతిలో అభివృద్ధి చేయాలని కోరినట్లు తెలిపారు. సమస్యలపై స్పందించిన చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీధర్ త్వరలోనే ట్రైన్ స్టాపేజీలపై సానుకూల నిర్ణయం తీసుకుంటామని తెలిపారన్నారు. మిగిలిన రైల్వే అభివృద్ధి అంశాలు కూడా అత్యున్నత అధికారుల సమగ్ర కమిటీ సమావేశంలో పరిగణలోకి తీసుకుంటామని తెలిపినట్లు పేర్కొన్నారు.

అన్నమయ్య ప్రాజెక్టును పూర్తి చేయాలి

రాజంపేట, నవంబర్13 ప్రభాతవార్త

రాజంపేట నియోజకవర్గంలోని అన్నమయ్య ప్రాజెక్టు వరదల వల్ల తెగి పోయి దాదాపు నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతున్నా ప్రాజెక్టును పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని రైతులకు సాగునీరు తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బి .నారాయణ, కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ నాయకులు సత్తార్, బీఎస్పీ పార్టీ రాష్ట్ర నాయకులు గుర్రప్ప, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక జిల్లా కార్యదర్శి ఆంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం వీరు అన్నమయ్య ప్రాజెక్టును సందర్శించి పరిశీలించడం జరిగింది. అనంతరం రాజంపేట లోని ఎన్జీవో హోం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నమయ్య ప్రాజెక్టు వరదల వల్ల తెగి నాలుగు సంవత్సరాలు అవుతుంటే కనీసం పాలకులు ప్రాజెక్టు ను పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకొని పోవడం వల్ల చుట్టుపక్కల గ్రామాలు నీటమునగాయని, ఆ గ్రామ నిర్వాసితులను ఆదుకోవడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఇల్లు కట్టివ్వడం కూడా పూర్తి చేయలేదన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు భూ నిర్వాసితులకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. గాలేరు నగరి ప్రాజెక్టు రెండో దశ పనులు ఇప్పటికీ పూర్తి కాలేదని, నిర్మాణం పూర్తయితే ఉమ్మడి కడప జిల్లాలోని లక్ష 55 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, అదేవిధంగా తిరుపతి జిల్లాలో లక్ష పది వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని వారు తెలిపారు. ఈ ప్రాజెక్టును ప్రారంభించి 32 సంవత్సరాలు అవుతుందని అయినా కూడా రెండో దశ పనులు పూర్తి చేయడంలో ప్రభుత్వాలు చొరవ చూపలేదని ఆరోపించారు. అన్నమయ్య ప్రాజెక్టుతో పాటు హంద్రీనీవా, వెలిగొండ, తెలుగు గంగ ప్రాజెక్టులను పూర్తిచేయాలని ఈ ప్రాజెక్టులను పూర్తి చేస్తే రాయలసీమ జిల్లాలతో పాటు నెల్లూరు



అన్నమయ్య ప్రాజెక్టు వద్ద బి.నారాయణ, ఇతర నేతలు

ప్రకాశం జిల్లాలో 24 లక్షల ఎకరాలకు సాగునీరు, ఒకటిన్నర కోటి మందికి తాగునీరు అందుతుందన్నారు. ఈ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి కేవలం 23 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే పూర్తవుతాయని, వీటిని పక్కనపెట్టి 87 వేల కోట్లు కేటాయించి గోదావరి బనకచర్ల పెన్నా నదుల అనుసంధానం చేస్తున్నారని విమర్శించారు,ప్రతి సంవత్సరం కృష్ణా నదిలో నీరు వృధాగా పోతున్నాయని ఈ సంవత్సరం కూడా వెయ్యి టీఎంసీలు పైనే సముద్రంలో కలిశాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విభజన హామీలను అదేవిధంగా పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి రైతుకు నీరు అందేలా కృషి చేయాలని లేకపోతే వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఆందోళనను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్, రెవల్షనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ సుబ్బరాయుడు, విద్యార్థి సంఘ నాయకులు సగిరి రాజేంద్రప్రసాద్, నాగేంద్రబాబు, గోపి పాల్గొన్నారు.

ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి

ప్రొద్దుటూరు అర్బన్ నవంబర్ 13 ప్రభాత వార్త

జిల్లా ఆసుపత్రి, ప్రొద్దుటూరులో జమ్మలమడుగు డివిజన్ పరిధిలోని ఆర్యంపిలకు వారి విధి విధానాల గురించి గురువారం సమావేశం జరిగినది. ఈ సమావేశంలో రెవిన్యూ డివిజనల్ అధికారి సాయి శ్రీ మాట్లాడుతూ ఆర్ఎంపిలు ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని, డాక్టర్ అని వ్రాసుకోకూడదని, క్లినిక్ మరియు ఆసుపత్రి అని వ్రాయకూడదని, కేవలం ప్రథమ చికిత్స కేంద్రం అని బోర్డు పెట్టుకోవాలని, వ్యాధులు రాకుండా సలహాలు సూచనలు ఇచ్చి చికిత్సకు వెళ్ళవలసిన ఆసుపత్రి సూచించి ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం చికిత్స చెయ్యాలని ఎవ్వరైనా నిబంధనలకు వ్యతిరేకంగా చికిత్స చేసిన యెడల కఠిన చర్యలు తీసుకొంటామని తెలిపారు. అలాగే ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి గీత మాట్లాడుతూ ప్రథమ చికిత్స కేంద్రంలో ప్రథమ చికిత్స మాత్రమే చేయాలన్నారు. అలా ఎవ్వరైనా చట్ట వ్యతిరేక కలపాలకు పాల్పడుతున్నారని తెలిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకొంటామని తెలిపారు. డెమో భారతి మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ నదా శివయ్య మాట్లాడుతూ లింగనిర్ధారణ పరీక్షలకు ప్రోత్సహించి స్కానింగ్ లు చేపించిన యెడల వారి మీద కఠిన చర్యలు తీసుకొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నజీర్, వెంగలరెడ్డ, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగి చేతి వాటం

పులివెందుల, నవంబర్ 13 ప్రభాత వార్త :

పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలంలోని అంకాలమ్మ గూడూరు సచివాలయంలో హార్టికల్చర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న మల్ రెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి సచివాలయ ఉద్యోగి తన చేతివాటాన్ని ప్రదర్శించాడు. ప్రతి నెల ఒకటో తేదీన ప్రభుత్వం నుంచి అందుతున్న వృద్ధాప్య పింఛను వృద్ధులకు ఇవ్వకుండా మరియు సబ్సిడీ విత్తనాల కోసం వసూలు చేసిన సొమ్మును ప్రభుత్వానికి జమ చేయకుండా లక్షల రూపాయలతో పరారైన సంఘటన చోటుచేసుకుంది. ఒకటో తేదీ పింఛన్ సొమ్ము చేతికి అందిన వెంటనే వృద్ధులకు పంపిణీ చేయకుండా పరారయ్యాడు. అనుమానం వచ్చి ఉన్నతాధికారులకు విషయం తెలపగా వారు జిల్లా కలెక్టర్ వారికి సమాచారం అందించడంతో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఉన్నత అధికారులతో మాట్లాడి పింఛన్దారులకు ఇబ్బంది కలగకుండా పంపిణీ చేయడం జరిగింది. సచివాలయ ఉద్యోగులు ఫిర్యాదు మేరకు సింహాద్రి పురం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు అయింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరక ఎస్ఐ రవి సచివాలయంలో విచారణ చేపట్టగా లక్షలతో ప్రవీణ్ కుమార్ రెడ్డి పరార్ అయినట్లు విచారణలో తేలింది. దీంతో డీఎస్పీ మురళి నాయక్ సచివాలయ కేంద్రం వద్దకు వెళ్లి ఈ సంఘటనపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మీడియాతో డీఎస్పీ మురళి నాయక్ ఆయన మాట్లాడుతూ ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటుచేసి జల్లేడ పడుతున్నామని వీలైనంత తొందరలో ప్రవీణ్ కుమార్ రెడ్డిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి తస్కరించబడ్డ సొమ్మును కోర్టుకు అందించడం జరుగుతుందన్నారు.

మెడికల్ కళాశాలలపై వైసిపి దుష్ప్రచారం

కడప కార్పొరేషన్, నవంబర్ 13, ప్రభాతవార్త

మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేస్తున్నారని వైసీపీ నాయకులు దుష్ప్రచారాలు చేస్తున్నారని బిజెపి రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ ఎం.బా లకృష్ణ యాదవ్ మండిపడ్డారు. ప్రైవేట్ పబ్లిక్ పార్ట్నర్షిప్(పిపిపి) అనేది ప్రైవేటు జేషన్ కాదన్నారు. పిపిపి విధానంలో నాణ్యత మెరుగుపడుతుందన్నారు. శుక్రవారం కడప బిజెపి కార్యాలయంలో విలేకరులతో బాలకృష్ణ యాదవ్ మాట్లాడుతూ 17 మెడికల్ కాలేజీలో తెచ్చామని ఆర్భాటాలు చెప్పుకుంటున్నారు. కేవలం 20 శాతం పనులు కూడా పూర్తి చేయలేదనీ, గుత్తేదారులకు బిల్లులు చెల్లించ లేదని విమర్శించారు. పెండింగ్ బిల్లులను ఎన్డీఏ ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. ప్రైవేట్ వ్యక్తులకు భూమి అమ్మడం లేదని వారికి భూ హక్కులు కల్పించలేదని స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వ మాదిరిగా బ్యాంకులకు భూములను తనాఖా పెట్టలేదన్నారు. రాష్ట్ర హైయర్ ఎడ్యుకేషన్ రెగ్యులేషన్ అండ్ మోని టరింగ్ కమిషన్ నిర్ణయం మేరికే ఎంబిబిఎస్ సీట్ల ఫీజులను నిర్ణయిస్తుం దన్నారు. ప్రభుత్వ కళాశాలలో రిజర్వేషన్లు యధాతధంగా కొనసాగుతాయ న్నారు. 70శాతం పడకల పేద ప్రజలకు కేటాయిస్తారని 30 శాతం పడకలు చార్జీలు వసూలు చేస్తారని స్పష్టం చేశారు. యాజమాన్యం ప్రభుత్వానిదేనని, ప్రైవేటు కేవలం భాగస్వామి మాత్రమే అని అన్నారు. మెడికల్ కళాశాలలపై వైసీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగిరెడ్డి, కృష్ణారెడ్డి, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకే ఉత్తమ అవార్డులు

వేంపల్లి:నవంబర్:13:(ప్రభాత వార్త)

ప్రతి ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు మంచి విద్య భోధన అందించిన వారికి ఉత్తమ అవార్డులు లభిస్తుందనీ ఎంఈవోలు వెంకటరామిరెడ్డి, స్టాలిన్ ఐజాక్లు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంఐ పి ఉర్దూ మెయిన్ పాఠశాల లోనీ ఉత్తమ రాష్ట్ర ఉర్దూ అకాడమీ అవార్డు గ్రహీత ఫరీదాకు వారు శాల్వాతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లోపనిచేసే ప్రతి ఉపాధ్యాయులు అందించే సేవలను ప్రభుత్వం గుర్తిస్తుందన్నారు. అలాగే రాష్ట్ర జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీత ఫరీదాకు వారు ఆ పాఠశాల పిఎస్ హెచ్ఎం అమ్మని ఉపాధ్యాయురాళ్లు వనిపెంట షకీలా, ప్రభావతి, గౌసియాలు ఆమేకు ప్రతేకంగా అభినందనలు తెలిపారు.

వాంగ్మూలానికి ముందే చెక్ బౌన్స్ కేసుల్లో డబ్బు చెల్లిస్తే ఏలాంటి జరిమానా లేకుండా కేసు కొట్టివేత

(చెక్ బౌన్స్ కేసుల్లో కొత్త మార్గదర్శకాలను విడుదల చేసిన సుప్రీం కోర్టు)

బద్వేలు లీగల్, నవంబరు 13 ప్రభాతవార్త :

దేశ వ్యాప్తంగా వివిధ న్యాయస్థానములలో పెండిగులో వున్న లక్షలాది చెక్ బౌన్స్ కేసుల్లో సత్వర పరిష్కారానికి సుప్రీం కోర్టు నూతన మార్గదర్శకాలను విడుదల చేసింది. చెక్ బౌన్స్ కేసుల్లో తమ వాంగ్మూలము నమోదుకు ముందే చెక్కులోని పైకం మొత్తాన్ని చెల్లిస్తే ఎటువంటి జరిమానా లేకుండా ట్రయల్ కోర్టు జడ్జి ఆ కేసును కొట్టివేయవచ్చని సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ఆ మేరకు జస్టిస్ మన్మోహన్, జస్టిస్ ఎన్.వి. అంజారియా ధర్మాసనం మార్గదర్శక ఆదేశాలను కూడా జారీ చేసింది. ఈ 'ప్రకారం చెక్ బౌన్స్ కేసుల్లో నిందితులు తమ వాంగ్మూలాన్ని కోర్టులో నమోదు చేయడానికి ముందే చెక్కుపై వున్న పూర్తి మొత్తాన్ని చెల్లిస్తే వారిపై ఏలాంటి జరిమానా విధించకుండానే కేసును కొట్టివేయాలని ట్రయల్ కోర్టులకు ధర్మాసనం స్పష్టం చేసింది. ఒకవేళ వాంగ్మూలం నమోదు చేసిన తరువాత కానీ, తీర్పు వెలువడక ముందే డబ్బు చెల్లిస్తే చెక్ మొత్తంపై 5 శాతం జరిమానా విధించి కేసును ముగించవచ్చని కూడా తెలిపింది. ఈ జరిమానా మొత్తాన్ని న్యాయసేవ ప్రాధికార సంస్థకు జమ చేయాల్సి వుంటుంది. ఈ కేసుల గురించి పై న్యాయస్థానాలకు వెళ్ళినపుడు జరిమానా శాతం పెరుగుతుందని కూడా ధర్మాసనం పేర్కొనింది. కేసు సెషన్స్ కోర్టు లేదా హై కోర్టు దశలో వున్నపుడు రాజీ కుదిరితే చెక్కు మొత్తంపై 7 1/2 శాతం చెల్లించాల్సి వుంటుంది. అదే కేసు సుప్రీం కోర్టు వరకు వస్తే ఈ జరిమానా 10 శాతానికి పెరుగుతుందని ధర్మాసనం వివరించింది. దేశంలోని ప్రధాన నగరాల, జిల్లా కోర్టుల్లో చెక్ బౌన్స్ కేసులు భారీగా పెరిగిపోవడంపై ఆందోళన వ్యక్తం చేసిన ధర్మాసనం 15 ఏళ్ళ నాటి నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంటు ఆక్టు (ఎన్ఐ ఆక్టు) లోని నిబంధనలను సవరిస్తూ ఈ నూతన విధానాన్ని ప్రవేశపెట్టింది. చెక్ బౌన్స్ కేసుల విచారణలో జాప్యానికి నిందితులకు సమన్లు జారీ చేసే ప్రకియ ఒక ప్రధాన కారణంగా వుందని అభిప్రాయపడిన ధర్మాసనం, ఇకపై "దస్తీ సమన్లు" (ఫిర్యాదుదారుడే నేరుగా సమన్లు అందించడం) విధానాన్ని కూడా అనుమతించాలని ఆదేశిస్తూ ఈ చర్యల ద్వారా కేసుల విచారణ వేగవంతమై కోర్టులపై భారం తగ్గుతుందని స్పష్టం చేస్తూ వాంగ్మూలానికి ముందే చెక్ బౌన్స్ కేసుల్లో ఏలాంటి జరిమానా లేకుండా కేసు కొట్టివేయవచ్చని తీర్పును ఇస్తూ ఇలాంటి కేసుల పరిష్కారానికి సుప్రీం కోర్టు నూతన మార్గదర్శకాలను జారీ చేసింది. (క్రిమినల్ అప్పీల్ నెం. 1755/2010 సంజాబిజ్ ధారీ ఎదిరి కిషోర్ ఎస్ బార్కర్ మరియు ఇతరులు).

చలో ఢిల్లీ విజయవంతం చేయండి

పీలేరు నవంబర్ 13, ప్రభాతవార్త:

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయి జరిగిన దాడికి నిరసనగా మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ అన్నమయ్య జిల్లా సీనియర్ నాయకులు పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం పీలేరు పట్టణంలో చలో ఢిల్లీ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి పై కోర్టులోనే కాలి బూటుతో దాడి చేసిన లాయర్ కిషోర్పై దేశభక్తిగా కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్తో నవంబర్ 17వ తేదీన ఢిల్లీ నడిపొడ్డున జంతర్ మంతర్లు దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన నిర్వహించబడునని ఈ కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లాలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి విద్యార్థి విభాగం నాయకులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పీలేరు మండల అధ్యక్షులు గండికోట రెడ్డి కుమార్, ఎం.ఎస్.పి పీలేరు మండల అధ్యక్షులు బాలసుబ్రమణ్యం, యువ నాయకులు చరణ్ కుమార్, అన్నవరం,, ప్రసాద్ నరేష్ లక్ష్మణ్, బాబు, వెంకట రమణ, సరోజ విద్యార్థి విభాగం యశ్వినీ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కేబుల్ వైర్ల దొంగల అరెస్ట్

పులివెందుల, నవంబర్ 13 ప్రభాత వార్త :

పులివెందుల నియోజకవర్గం లోని లింగాల మండలం మురారి చింతల అంబకపల్లె గ్రామాలకు చెందిన రైతుల పొలాల్లో కేబుల్ వైర్లను కత్తిరించి షెడ్డు పగలగొట్టి అందులోని కేబుల్ వైర్ల చోరికి పాల్పడ్డ కేసులో ముద్దాయిలు అరెస్ట్ చేసి వైర్లను తరలిస్తున్న ఆటో మరియు బైక్ ను స్వాధీనం చేసుకున్నట్లు పులివెందుల డిఎస్పి మురళి నాయక్ తెలిపారు. స్థానిక డిఎస్పి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైర్లను దొంగలించిన కేసులో జమ్మ య్య, మోతి నాగరాజు లను గురువారం లింగాల మండలం అంబకపల్లి గ్రామ సమీపంలోని ముదిగుబ్బ రోడ్డులోని ముదారి చింతల క్రాస్ వద్ద లింగాల ఎస్సై ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. వీరి ఇరువురి పై లింగాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఇద్దరి నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సిఐ రమణ ఎస్ఐ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

కోటి సంతకాల సేకరణ

కలికిరి, నవంబరు 13, ప్రభాతవార్త:

మండలంలోని గుట్టపాలెం పంచాయతీలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కలికిరి మండలం వైసీపీ ప్రధాన కార్యదర్శి గుట్టపాలెం పార్టీ అధ్యక్షుడు కంభం ద్వారకనాథ్రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ చేయడంపై సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వైద్య విద్యను పేద విద్యార్థులకు దూరం చేసే విధంగా తయారైందని వారు తెలిపారు. కార్యక్రమంలో భాస్కర్రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాదాస్పదంగా ఆలయం స్థలం

పీలేరు, నవంబర్ 13 ప్రభాతవార్త:

ఇరువర్గాలకు సర్ది చెబుతున్న సీఐ యుగంధర్

పట్టణంలోని ఆర్టీసీ నల్లగుట్టలో ఓ ఆలయం స్థలం వివాదస్పదంగా మారింది. సర్వే నెంబరు 118లో రెండు సెంట్ల స్థలంలో ఓం శక్తి ఆలయం నిర్మాణం చేపట్టాలని, ఇళ్ల మధ్యలో శక్తివంతమైన ఓం శక్తి ఆలయం నిర్మించడం సరికాదని మరో వర్గం వాగ్వాదానికి దిగారు. ఈ విషయం ఫిర్యాదు అందుకున్న సీఐ యుగంధర్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇరు వర్గాలకు సీఐ సర్దిచెప్పి విషయం తహశీల్దార్ వద్దకు తెలియజేసి సర్దుబాటు చేసుకోవాలన్నారు. ఈ ప్రాంతంలో ఆలయం నిర్మించాలో వద్దో పెద్దల సమక్షంలో నిర్ణయం తీసుకుని శాంతయుతంగా సమస్య పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

16న ఉచిత కంటి వైద్య శిబిరం

పీలేరు నవంబర్ 13 ప్రభాతవార్త:

పీలేరు తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు వగళ్ళ చంద్రారెడ్డి గురువారం ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. స్థానిక పాత బస్టాండ్ లోని పెన్షనర్ల అసోసియేషన్ కార్యాలయంలో 16న ఆదివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు తిరుపతి ఆమెరికన్ లేజర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ల శిబిరం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఎంప్లాయీస్ హెల్త్ కార్డ్, ఆరోగ్యశ్రీ ఉన్నవారికి శుక్లం ఆపరేషన్లు ఉచితంగా చేయబడుతుందని తెలియజేశారు. వివరాలకు అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్స్, అన్నమయ్య సర్కిల్, రాస్ బిల్డింగ్ ఎదురుగా, తిరుపతి, సెల్: 84989 01969 ్య సంప్రదించాలని సూచించారు.

అధిక శబ్దాలు వచ్చే సైలెన్సర్లు స్వాధీనం

కడప క్రైం, నవంబరు 13, ప్రభాతవార్త:

నగరంలో సైలెన్సర్లు బిగించుకొని భారీ శబ్దాలు చేసుకుంటూ తిరుగుతున్న ద్విచక్ర వాహనాలపై జిల్లా ఎస్పీ షెల్కే నవికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పోలీసులు ఉక్కుపాదం మోపారు. కడప డీఎస్పీ ఎ.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కడప ట్రాఫిక్ సీఐడీ జావీద్ టూవీలర్లకు కంపెనీ బిగించిన సైలెన్సర్లు తొలగించి శబ్దం చేసే వాటిని అమర్చుకు తిరుగుతున్న 40 సైలెన్సర్లు స్వాధీనం చేసుకొని వాటిని 7 రోడ్ల సర్కిల్ వద్ద గురువారం రోడ్డు రోలర్తో తొక్కించి నాశనం చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ అధిక శబ్దాలు చేసే సైలెన్సర్లు వాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాలన్నీ పరిశుభ్రంగా ఉండాలి

రాజుపాళెం, నవంబర్ 13, ప్రభాతవార్త:

గ్రామాలలోని వీధులన్నీ పరిశుభ్రంగా ఉండాలని గ్రామాలలో పచ్చదనం పెంపొందించాలని ఎంపీడీవో రామనాథరెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు గురువారం జరిగిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలో, వీధులలో పారిశుద్ధం కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని, పచ్చదనాన్ని పెంపొందించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల అనుసారం ప్రతి కార్యక్రమంను సంబంధిత శాఖ అధికారులు తూచా తప్పకుండా పాటించి విజయవంతం చేయాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వామిత్వ సర్వే ద్వారా గ్రామాల్లోని నివాసాలు, సొంత స్థలాలకు ఆస్తి హక్కును కల్పించబడుతుందని ఎంపీడీవో రామనాథరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కొన్ని గ్రామాల్లో మొదటి విడత సర్వే నిర్వహిస్తున్నట్లు అది 24వ తేదీకి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ మండల పరిషత్ అధికారులు సమన్వయంతో పనిచేసే పూర్తి చేయాలని తెలిపారు. గ్రామాల్లో గ్రామసభ నిర్వహించి అభ్యంతరాలను స్వీకరించి సవరణలు ఉన్నట్లయితే వాటిని పరిష్కరించి ప్రజలందరికీ ఆస్తి యాజమాన్య హక్కు కార్డులను అందజేస్తామని తెలిపారు. దీంతో ప్రజలందరికీ ఎంతో ఉపయోగకరమని ఈ కార్యక్రమానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మనోహర్ రెడ్డి, ఈఓపిఆర్డి శాకీర్ అలీ ఖాన్, గ్రామ సచివాలయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని గనుల నిర్వహణపై దృష్టి సారించాలి

కడప, నవంబర్ 13 ప్రభాతవార్త:

జిల్లా ఆర్థిక అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న గనుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మైనింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో జేసీ అదితి సింగ్ తో కలిసి.. జిల్లాలో మైనింగ్ క్వారీల నిర్వహణపై సంబందిత మైన్స్ అధికారులతో జిల్లా కలెక్టర్ డి.ఆ శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అపారమైన ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని, వాటిని జిల్లా ఆర్థిక వనరుగా సద్వినియోగం చేసుకోవడంలో ప్రత్యేక దృష్టి సారించాల్సిన బాధ్యత మైనింగ్ అధికారులపై ఉందన్నారు. అందులో భాగంగా జిల్లాలోని గనుల నిర్వహణ పనితీరుపై సమీక్షించారు. ప్రస్తుతం జిల్లాలో ఎన్ని గనులు నిర్వహణలో ఉన్నాయి..? నిర్వహణలో ఉన్న అన్ని క్వారీలకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా..? నిబంధనలకు లోబడి నిర్వహణలో ఉన్నాయా..? అన్ని రకాల భద్రతా ప్రమాణాలను పటిస్తున్నారా..? సామాజిక బాధ్యత, వార్షిక రాబడి, ఆదాయం తదితర అన్న అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్.. మరిన్ని వివరాలు, పూర్తి సమాచారంతో.. తదుపరి సమావేశానికి హాజరవ్వాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య మైన్స్ డిడి సుబ్రమణ్యం, మైన్స్ విజిలెన్స్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ సుధ, రాయల్టీ ఇన్స్పెక్టర్ లు తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలు భవిష్యత్తుకు చేటు

పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 13 ప్రభాతవార్త:

ప్లాస్టిక్ వర్గాలు మానవాళి భవిష్యత్తుకు చేటని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రతపై పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు ఉప సర్పంచ్లకు శిక్షణ కార్యక్రమం శ్రీ శక్తి భవన్లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యర్థ పదార్థాలను గ్రామాలలో ఇంటి వద్దనే వేరువేరుగా అందించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్లాస్టిక్ తో కలిగే అనర్థాలను వివరించి వాటికి దూరంగా ఉండేలా చూడాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించేలా అవగాహన కల్పించాలన్నారు. రాబోయే రోజుల్లో గ్రామాల్లో స్వచ్ఛతే ప్రదానంగా ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయని చెప్పారు. శుక్రవారం డ్వాక్రా సంఘాల మహిళలు, రిసోర్స్ పర్సన్ లకు ఇదే అంశంపై శిక్షణ ఉంటుందన్నారు. శిక్షకులు ఆర్ సి ఓబులేసు, సురేంద్ర పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చిత్త రవి ప్రకాష్ రెడ్డి యనమల సుధాకర్, కల్లూరు రమణారెడ్డి పలువురు పాల్గొన్నారు.

క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ శిక్షణ

కలసపాడు, నవంబర్ 13 ప్రభాతవార్త:

కలసపాడు మండలంలోని గ్రామపంచాయతీ సర్పంచ్,లు, పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచ్ లు,మండల రిసోర్స్ సెంటర్స్ గ్రీన్ అంబాసిటర్స్, గ్రీన్ గార్డ్స్ లకు,13,14 తేదీలలో విఏఓ లు పంచాయతీ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ లు, ఎస్. హెచ్. జి. మెంబర్లు కు జరుగనున్న శిక్షణా కార్యక్

పంచాయతీల ఆదాయం ఆన్‌లైన్‌లోనే

తంబళ్లపల్లె నవంబర్ 13 ప్రభాతవార్త ఃమండలంలోని పంచాయతీలలో వచ్చే ఆదాయం ప్రతి రూపాయి ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు జరగాలని స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి సూచించారు. గురువారం ఆయన మండల కేంద్రంలో పలు దుకాణాలలో పంచాయతీ పన్ను వసూళ్లలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై పారిశుద్ధం, తాగునీరు, మొలిక సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ ఆదాయ వనరులు పెంచుకోవడానికి పలు సూచనలు సలహాలు చేశారు. పారిశుద్ధం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సమస్యలపై అధికారుల పర్యవేక్షించాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, డిప్యూటీ ఎంపీడీఓ ప్రసాద్, ఎంఈఓ తదితరులు పాల్గొన్నారు.

చోరీల నియంత్రణకు గస్తీ ఏర్పాటు చేయండి

సిద్దవటం నవంబర్ 13 ప్రభాతవార్తమండలంలో చోరీలు జరగకుండా పగలు, రాత్రి వేళల్లో పోలీసు సిబ్బందితో గస్తీని ఏర్పాటు చేసి చోరీలను నియంత్రించాలని కడప డిఎస్పీ వెంకటేశ్వర్లు సిద్దవటం ఎస్సై మహమ్మద్ రఫీ, ఒంటిమిట్ట సీఐ బాబు కు సూచించారు. సిద్దవటం పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీలో భాగంగా గురువారం డిఎస్పీ సిద్దవటం పోలీస్ స్టేషన్‌లోని కేసుల నమోదు, రికార్డులను తనిఖీ చేసి లా అండ్ ఆర్డర్‌ను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను పోలీసులు దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలని సిబ్బందికి ఆదేశించామన్నారు. దొంగతనాల కేసులను శాస్త్రియ పద్ధతిలో చేదిస్తామన్నారు. రాత్రి వేళల్లో గ్రామాల్లో పల్లె నిద్ర కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహించాలని ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సీఐ బాబు, సిద్దవటం ఎస్సై మహమ్మద్ రఫీ, ఏఎస్ఐలు సుబ్బరామచంద్ర, కడప బాబయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నిమోనియా పట్ల జాగ్రత్త వహించండి

బద్వేలు, నవంబర్ 13, ప్రభాతవార్తనిమోనియా పట్ల జాగ్రత్త వహించాలని తొట్టిగారిపల్లె వైద్యాధికారి వినయ్‌కుమార్ అన్నారు. బద్వేల్ మండలంలో గురువారం సి బోయినపల్లిలో లార్వా, ఫీవర్, ఇంటింటి సర్వే నిర్వహించి, ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించారు. రోడ్లపై నీరు నిల్వ లేకుండా చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, వర్షాలు పడి, వాతావరణం మారిందన్నారు. మంచు పడుతున్నందున జలుబు, దగ్గు ఉందన్నారు. కాచి వడగట్టిన నీటిని తాగాలన్నారు. ప్రతి శుక్రవారం ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి వేల రూపాయలు పోగొట్టుకోవద్దన్నారు .ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శిరీష, హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సూపర్వైజర్ వెంకటమ్మ, తివిల్ఫీ లక్ష్మీనారాయణమ్మ, నాగలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

బాలబాలికల దినోత్సవ వేడుకలు

ఎర్రగుంట్ల, నవంబర్ 13, ప్రభాతవార్త:మండల పరిధిలోని తిప్పలూరు గ్రామంలో ఉన్న శ్రీ సాయి చరణ్ హైస్కూల్‌లో శుక్రవారం బాలబాలికల దినోత్సవం సందర్భంగా ఉత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బాలబాలికల దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఎల్కేజీ నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులకు వివిధ రకాల ఆటపోటీలు క్విజ్ పోటీలు డ్రాయింగ్ పోటీలు సాంస్కృత కార్యక్రమాలను నిర్వహించారు. పోటీలలో విజేతగా నిలిచిన విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు అందిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం పలు రకాల విద్యా సంక్షేమ పథకాలను కూడా అందే విధంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మండల స్థాయి క్విజ్ పోటీలు

సుండుపల్లె, నవంబర్ 13, ప్రభాతవార్త :మానవతా సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థులకు తెలుగు హిందీ మరియు ఇంగ్లీష్ ఈ మూడు లాంగ్వేజెస్ పైన మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహిస్తారని, ఈ పోటీలకు ప్రతి పాఠశాల నుంచి 10వ తరగతి చదివే ఇద్దరు విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. ఈ నెలలో జరిగే ఎస్ ఏ 1 సిలబస్ వరకు మాత్రమే ప్రశ్నలు ఉంటాయి. ఈ క్విజ్ పోటీలు ఈనెల 20వ తేదీన అనగా గురువారం ఉదయం 10 గంటలకు మండల ప్రాథమిక పాఠశాల టి సుండుపల్లెలో నిర్వహిస్తారన్నారు. విజేతలకు బహుమతులు అందజేస్తారని, పోటీలలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మాత్రమే పాల్గొనాలన్నారు.

సీజనల్ లైఫ్‌హుడ్ మ్యాపింగ్ కార్యక్రమం

చిన్నమండెం నవంబర్ 13 ప్రభాతవార్త:మండలంలో స్థాయి సీజనల్ లైఫ్‌హుడ్ మ్యాపింగ్ కార్యక్రమం నిర్వహించారని, ఈ కార్యక్రమంలో వ్యవసాయం, ఉద్యాన, పశుసంవర్ధక, బిందుసేద్యం, రెవిన్యూ మరియు మత్స్య రంగాలకు సంబంధించిన జీవనోపాధి అవకాశాలను గుర్తించడం, మెరుగుపరచుకోవడం, వాతావరణ మార్పుల ప్రభావాలను చర్చించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో రైతులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికా చర్యలపై విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమానికి డిపిఎం వెంకట్ మోహన్, మండల వ్యవసాయ శాఖ అధికారి గీతా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డీపీఎం మాట్లాడుతూ వాతావరణ మార్పుల కారణంగా అధిక ఎండలు, అతివృష్టి వంటి పరిస్థితులు స్థానిక వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, ఈ ప్రాజెక్ట్ ద్వారా రైతులు వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు పద్ధతులను మార్చుకోవడం, జీవనోపాధిని మెరుగుపరచుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం అధ్యక్షతన అగ్రికల్చర్ ఆఫీసర్ గీతా, WFP స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ నర్సింహా రెడ్డి, డిస్ట్రిక్ట్ యాంకర్ చందన, వెటర్నరీ డాక్టర్ భాస్కర్ హార్టికల్చర్ ఆఫీసర్ సురేష్ బాబు, ప్రకృతి వ్యవసాయ మండల టీమ్‌లీడర్ భూపాల్ రెడ్డి, మండల సిబ్బంది, అన్నిశాఖల మండల అధికారులు, రైతుసంఘ సభ్యులు పాల్గొన్నారు.

శిక్షణలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు

మైదుకూరు, నవంబర్ 13, ప్రభాతవార్త:స్థానిక కడప రోడ్డు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సభా భవనంలో సర్పంచులు, ఉప సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఏర్పాటు చేయడమైనది కార్యక్రమంలో పలు అంశాలపై అధికారులు పలు సూచనలు చేశారు. అంతేకాకుండా శుక్రవారం 14వ తారీఖున మండల రిసోర్స్ పర్సన్ ఆధ్వర్యంలో గ్రీన్ అంబాసిడర్లకు మరియు గ్రీన్ గార్డ్ లకు శిక్షణ కార్యక్రమంతో పాటు వి.ఓ.ఏ లకు అధ్యక్ష ఉపాధ్యక్షులకు ఎస్.హెచ్.జి మెంబర్లకు మండలంలోని అన్ని గ్రామాలకు క్లీన్ అండ్ గ్రీన్ పైన శిక్షణ ఉంటుందని మండల పరిషత్ అభివృద్ధి శ్రీధర్ నాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారు.

రైతులు అప్రమత్తంగా ఉండండి

రామసముద్రం నవంబర్ 13ప్రభాతవార్తమండలంలోని ప్రతి రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గురువారం పోలీస్ స్టేషన్‌లో విలేకురలతో మాట్లాడుతూ మండలంలో అక్కడక్కడా విద్యుత్ వైర్లు, ట్రాన్స్ ఫార్మర్ లు డ్యామేజి చేసి కాపర్ వైరు దొంగతనాలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాలలో మద్యానికి బానిసై చిల్లర దొంగతనాలు చేస్తున్నారని, ట్రాన్స్ ఫార్మర్లు, బోరు వద్ద గల షెడ్డు, రూముల వద్ద అవసరం లేని వ్యక్తులను అనుమతించరాదన్నారు. ప్రతి రైతు పొలాలు వద్ద వెలుగులు ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పనిముట్లు,ఎరువులు ఆస్తి విలువ ఎక్కువగా ఉంటే రైతులు సి సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదన్నారు. ఈ సమావేశంలో ఎస్సై డి. రమేష్ బాబు, ఏ ఎస్ ఐ హిమచలపతి, లోకేష్, గంగిరెడ్డి, భరత్ రెడ్డి కప్యూటర్ ఆపరేటర్ జ్యోతి సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నమండెం ఎంపిడిఓగా ఆదినారాయణ

చిన్నమండెం నవంబర్ 13 ప్రభాతవార్త:చిన్నమండెం మండల ఎంపిడిఓగా గురువారం ఏ.ఆదినారాయణ బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఆయన బద్వేలు లో డిప్యూటీ ఎంపీడీవో గా ఉంటూ ప్రమోషన్ మీద ఇక్కడికి రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం తాను కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ముద్దనూరు, నవంబర్ 13, ప్రభాతవార్త:మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ముని రాజా కాంప్లెక్స్ ఆవరణలో శుక్రవారం ఆపిల్ఐ కేర్ అండ్ ఆప్టికల్స్‌ను నూతనంగా ప్రారంభిస్తున్న సందర్భంగా నిర్వాహకులు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మండల ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో కంటి ఆపరేషన్‌కు ఎంపికైన వారిని కర్నూలు పట్టణంలోని శాంతి రాం వైద్యశాలకు ఉచితంగా తీసుకువెళ్లి ఆపరేషన్ నిర్వహిస్తారన్నారు.

డ్వాక్రా మహిళలకు రుణాలు మంజూరు

తొండూరు నవంబర్ 13, ప్రభాతవార్త :మండలంలోని వెలుగు కార్యాలయములో గురువారం మండల పరిధిలోని సంతకొవ్వూరు గ్రామ సంఘంలోని సంధ్య స్వయం సహాయక సంఘం 10 మంది సభ్యులకు డి జిటల్ మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రణాళిక ప్రకారం రూ 20,00,000 లక్షలు వెలుగు ఆసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకట నారాయణ మంజూరు చేయడమైనది, ఈ డబ్బును సభ్యులకు పాడి గేదెలు,గొర్రెలు మేకలు కచ్చితంగా కొనుగోలు చేయాలన్నారు. వాటి ద్వారా వచ్చే ఆదాయమును కొంత మీ యొక్క అవసరాలకు వాడుకుని కొంత డబ్బును తిరిగి చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ జిలాని బాషా విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ అనురాధ. సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గ్రామాలు పరిశుభ్రత, పచ్చదనంపై అవగాహన

సిద్ధవటం నవంబర్ 13 ప్రభాతవార్తగ్రామాలు పరిశుభ్రంగా పెట్టుకునేందుకు రెండు రోజులపాటుశిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు మండల కేంద్రమైన ఎంపీడీవో సభా భవనంలో గురువారం ఎంపీడీవో ఫణి రాజకుమారి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు పరిశుభ్రత, పచ్చదనంతో ఉండేందుకు ఉన్నతాధికారి ఆదేశాలతో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశామని గ్రామాలు పరిశుభ్రంగా పెట్టుకునేందుకు ప్రజలకు పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లోఅవగాహన కల్పించాలని గృహాల నుండి రోడ్లపైకి మురుగునీరు, చెత్తవెయ్యకుండా ప్రజలకు తెలపాలని దానివల్ల గ్రామం నందు అపరిశుభ్రత ఏర్పడి సీజన్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి మెహతాబ్ యాస్మిన్ ఆర్టబ్ల్యూఎస్ ఏఈ గురుప్రసాద్, పిఆర్ఏఈ, నాగరాజు, ఏపిఎం, సుజాత ఉపాధిహామీ ఎపిఓ నరసింహులు పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు పాల్గొన్నారు.

స్మార్ట్ కిచెన్‌ను పరిశీలించిన డీఈవో

ముద్దనూరు, నవంబర్ 13, ప్రభాతవార్త:మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో చేపడుతున్న స్మార్ట్ కిచెన్ ను జిల్లా విద్యాశాఖ అధికారి శంఘుద్దీన్ గురువారం పరిశీలించారు. అనంతరం బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించి పాఠశాలల పరిసరాలలో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ కిచెన్ ఏర్పాటు చేస్తుందని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓబులేష్ పాల్గొన్నారు.



అందుబాటులో యూరియా

లక్కిరెడ్డిపల్లి నవంబర్ 13, ప్రభాతవార్తయూరియా అందుబాటులో ఉందని ప్రతి రైతు రబీ సీజన్లో ఉపయోగించుకోవచ్చు అని మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్ పేర్కొన్నారు గురువారం దప్పేపల్లి రైతు సేవ కేంద్రంలో యూరియా ఉలవలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది వర్షాలు తక్కువ కావడంతో రబీ సీజన్ కు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవతో వెలుగల్లు ప్రాజెక్టు నుంచి మండలంలోని అన్ని చెరువులకు నీరు వచ్చాయని ప్రతి చెరువు నిండుకుండలా ఉందని రైతులు పంటలు విస్తారంగా సాగు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనంపేట దప్పేపల్లి సర్పంచులు కేశవులు లక్ష్మీనారాయణ రైతు సేవా సిబ్బంది కృష్ణమోహన్ రెడ్డి మాజీ ఎంపీటీసీలు గోవింద్ వెంకటేష్ చిన్న గంగయ్య కావలి ఆంజనేయులు ఆనంద రెడ్డి ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా పంపిణీ చేస్తున్న దృశ్యం

కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి

లక్కిరెడ్డిపల్లి నవంబర్ 13 ప్రభాతవార్తబి ఎర్రగుడి గ్రామ పరిధిలోని హరిజనవాడకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు సిపిఐ మండల కార్యదర్శి కొమ్ము ఓబులేష్, అన్నారు. గురువారం దళితవాడలోనే దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన దళితుల బ్రతుకులు మాత్రం మారలేదన్నారు రాయచోటి నియోజకవర్గంలో ఉన్న దళితవాడలు ఏ ఒక్కటి కూడా అభివృద్ధి చెందలేదన్నారు. కనీసం కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు జిల్లా ఉన్నతాధికారులు నెలలో ఒక్క రోజైన దళితవాడను సందర్శించి వాళ్ల అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు రూపొందించాలన్నారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని దళిత వాడాలను కలిపి చలో అన్నమయ్య కలెక్టరేట్‌కు పిలుపునిస్తామని, ఈ కార్యక్రమంలో రవి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్‌లో జాక్‌పాట్ విధానాన్ని రద్దు చేయాలి

వైస్ ఛైర్మెన్ రామిశెట్టి ఆంజినేయులు

మదనపల్లె, నవంబర్ 13 ప్రభాతవార్త :టమోటా మార్కెట్‌యార్డులో రైతులకు నష్టం కలిగిస్తున్న జాక్‌పాట్ విధానాన్ని తక్షణం రద్దు చేయాలని వైస్ ఛైర్మెన్ రామిశెట్టి ఆంజినేయులు తెలిపారు. గురువారం మార్కెట్‌యార్డులో మంత్రులు నాదేళ్ళ మనోహన్, సత్యకుమార్‌యాదవ్, మండపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే షాజహాన్ బాషాల సమక్షంలో ఛైర్మెన్ జంగాల శివరామ్, వైస్‌ఛైర్మెన్‌గా రామిశెట్టి ఆంజినేయులు, కమిటీ సభ్యులచే సెక్రటరీ జగదీష్ అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వైస్‌ఛైర్మెన్ మాట్లాడుతూ రైతులు మార్కెట్‌కు పది టమోటా బాక్స్‌లు తీసుకువచ్చే ఒక్క బాక్స్ జాక్‌పాట్ పెట్టడం వల్ల రైతులకు నష్టం కలుగుతోందన్నారు. మార్కెట్ అభివృద్ధి చెందాలంటే ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు సహకరించాలన్నారు. జాక్‌పాట్ విధానంతో రైతులు పక్క ప్రాంతాలకు టమోటాలను తీసుకెలుతున్నట్లు ఆయన తెలిపారు. యార్డు అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని తనకు వైస్‌ఛైర్మెన్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి, మంత్రి నారాలోకేష్‌కు, ఎమ్మెల్యే షాజహాన్‌బాషాలకు కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు

మదనపల్లె, నవంబర్ 13 ప్రభాతవార్త :అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. గురువారం పట్టణంలోని కోమిటివానిచెరువును ఆయన సందర్శించి ఆ ప్రాంతంలో జరుగుతున్న కాలువ పనులు, రోడ్డుపనులను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చేసే పనులు నాణ్యతగా ఉండాలని అధికారులు, గుత్తేదారులను సూచించారు. పట్టణంలో ప్రజా అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. అనంతరం పట్టణంలోని 4వ వార్డు రామారావుకాలనీ నందు ఈశ్వరయ్యకు సిఎం సహాయ నిధి కింద రూ.1.45లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మంత్రిని స్వాగతిస్తున్న దృశ్యం

ఇంటర్మీడియట్ విద్య విజయ సోపానం

తంబళ్లపల్లె నవంబర్ 13 ప్రభాతవార్త ఃఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు మలిదశ విద్య భవిష్యత్తులో విజయ సోపానం కాగలదని స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి హితబోధ చేశారు. గురువారం ఆయన మోడల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ నిర్వహించి ఇంటర్మీడియట్ విద్యార్థుల విద్యా విధానం, అభ్యసన స్థాయి, మధ్యాహ్నం భోజనం, మొలిక సదుపాయాలపై ఆరా తీశారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో కష్టపడి చదివి సత్ఫలితాలు సాధించాలని హిత బోధ చేశారు. మధ్యాహ్నం భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ములకలచెరువు రహదారిలో ఎక్కడపడితే అక్కడ పంచాయితీ చెత్త డంపింగ్ పై ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే చెత్త తొలగించి పంచాయితీ చెత్త మల్లయ్య కొండ కింద డంపింగ్ యార్డ్ కు తరలించాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంఈఓ నాగ సుబ్బరాయుడు, ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

తంబళ్లపల్లె నవంబర్ 13 ప్రభాతవార్త ఃతంబళ్లపల్లె శాఖ గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతాయని గ్రంథాలయాధికారి జిలాని భాష తెలిపారు. ఈ వారోత్సవాలలో పుస్తక ప్రదర్శన, బాలల దినోత్సవం, వ్యాసరచన, చిత్రలేఖనం, ముగ్గుల పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించి ముగింపు రోజున బహుమతులు అందజేస్తామని విలేకరులకు తెలిపారు.

ఉద్యాన పంటల సాగుపై రైతులకు సదస్సు

మైదుకూరు, నవంబర్ 13, ప్రభాతవార్త:మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం వనిపెంట మరియు ప్రభుత్వం ఉద్యాన శాఖ సంయుక్తంగా ఉద్యాన పంటల సాగు మరియు వివిధ ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఉద్యాన పంటలైన అరటి, పసుపు, మిరప, టమోట మొదలగు వాటి సాగు మెలకువలు, సశ్య రక్షణ విధానాలు, పోషక యాజమాన్య పద్ధతుల గురించి కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి డాక్టర్ యం.బాలకృష్ణ సవివరంగా తెలియజేయడంతో పాటు ఉద్యాన శాఖ అధికారి ప్రభుత్వ పథకాలైన ఆయిల్ ఫామ్ సాగు, వెదురు సాగు మరియు వివిధ ఉద్యాన పంటలు వేసుకోవడానికి ప్రభుత్వం వారు ఇచ్చే సబ్సిడీలు, స్కీములు గురించి క్లుప్తంగా రైతులకు వివరించారు. కెవికె శాస్త్రవేత్తలు మరియు ఉద్యాన శాఖ అధికారులు రైతులకు మధ్య చర్చ కార్యక్రమము కూడా జరిగి రైతుల సందేహాలను శాస్త్రవేత్తలు సవివరంగా వివరించడం జరిగింది. ఉద్యాన పంటల సాగుకు సంబంధించిన కరపత్రాలను ఉద్యాన శాఖ వారు రైతు సోదరులకు అందించారు. ఈ కార్యక్రమంలో కె.వి.కె వనిపెంట శాస్త్రవేత్తలు ఉద్యాన అధికారులు, ఉద్యాన విస్తరణ అధికారులతో పాటు పెద్ద ఎత్తున రైతు సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సభను విజయవంతం చేశారు.

మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలి

కురబలకోట, నవంబర్ 13 ప్రభాతవార్త :మధ్యాహ్న భోజనం విద్యార్థులకు నాణ్యతగా ఉండేలా ఒడ్డించాలని ఎంపిడిఓ గంగయ్య నిర్వాహకులను ఆదేశించారు. గురువారం మోడల్‌స్కూల్‌లో ఆయన మధ్యాహ్న భోజన నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మెనూను పరిశీలించారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనాన్ని తినగలిగేలా వండాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం కస్తూరిబా పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు.

మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

వాహనాల తనిఖీ

మైదుకూరు, నవంబర్ 13, ప్రభాతవార్త:మైదుకూరు శ్రీకృష్ణదేవరాయల సర్కిల్లో వాహనాల తనిఖీ నిర్వహించి పలు వాహనాలకు జరిమానా విధించిన అర్బన్ సిఐ రమణారెడ్డి, వాహనాల తనిఖీలలో నెంబర్ ప్లేట్ లేకుండా మరియు తప్పుగా ఉన్న మోటారు వాహనాలకు, టు వీలర్ బైకులకు జరిమానా విధించినట్లు తెలియజేశారు.అంతేకాకుండా మద్యం సేవించి మోటారు సైకిళ్లు నడిపే ఇద్దరి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

లక్కిరెడ్డిపల్లి నవంబర్ 13 ప్రభాత వార్తమండలంలోని పలు ఎరువుల దకాణాల్లో సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ మజీద్ అహమ్మద్ వ్యవసాయ అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గోదాముల్లో పురుగుల మందులు, ఎరువుల నిల్వలు తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్ దుకాణాలలో ఉన్న ఎరువులు, పురుగు మందుల నిల్వ స్థితి, ధరల ప్రదర్శన, బిల్లుల నిర్వహణ, మరియు నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. రైతులకు సరైన, నాణ్యమైన ఎరువులు మరియు పురుగుమందులు విక్రయించాలనీ, ప్రభుత్వ నియమావళి ప్రకారం వ్యాపారం నిర్వహించాలనీ దుకాణదారులకు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని రాజకుమారి సిబ్బంది పాల్గొన్నారు.

కార్తీక మాసం సందర్భంగా అన్నదానం

ప్రొద్దుటూరు నవంబర్ 13 ప్రభాతవార్తకార్తీక మాసం పురస్కరించుకొని ప్రొద్దుటూరు వసంతపేటలో వెలసిన సాయి బాబా దేవాలయంలో గురువారం నిర్వాహకులు వరలక్ష్మి పుల్లారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తాదులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా భక్తాదులకు సాయిబాబా కృప కటాక్షాలు కలగాలని ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో జీవనం కొనసాగించాలని బాబాను వేడుకున్నారు.

రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

పీలేరు నవంబర్ 13 ప్రభాతవార్త:ఆదివారం మదనపల్లి నందు గల CSI JCM హాలులో జరుగు మాలమహానాడు మహాసభను విజయవంతం చేయుటకు మాలలం తా తరలి రావాలని నేడు చిత్తూరు జిల్లా సదుం మండలం ఎస్.ఎం.పల్లిలో జరిగిన కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ మహాసభలకు తెలంగాణ కర్ణాటక తమిళనాడు రాష్ట్రంలోని మాల మేధావులు, సామాజిక కార్యకర్తలు, పాల్గొంటారని మాలలు చైతన్యం పొంది అధిక సంఖ్యలో మాలలు మహాసభకు జిల్లా నుంచి తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పీలేరు మండల అధ్యక్షులు దుబ్బా శ్రీకాంత్, చిరంజీవి, సుబ్రహ్మణ్యం, ఆదినారాయణ,లక్ష్మీదేవి రమణయ్య, సహదేవయ్య లక్ష్మమ్మ, వెంకటరమణ, ప్రమీలమ్మ, రెడ్డమ్మ, శంకరయ్య, సిద్ధమ్మ, వెంకటమ్మ, రమణ, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం

గాలివీడు, నవంబర్ 13(ప్రభాతవార్త):క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని ఎంఈఓ పిల్లి నాగరాజు తెలిపారు. గురువారం రవిచంద్ర, గౌతమ్ పాఠశాలల ఆవరణలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను

న్యూమోనియాను అరికడదాం

రాయచోటి, నవంబర్ 13: ప్రభాతవార్త

న్యూమోనియాను అరికడదాం పిల్లల బాల్యాన్ని కాపాడుదామని అన్నమయ్య జిల్లా డిఆర్ఓ మధుసూదన్ రావు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జిల్లా ఇమ్యునైజేషన్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించబడిన పోస్టర్ను డిఆర్ఓ మధుసూదనరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ భారతదేశ ఆరోగ్య మరియు సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రారంభించిన సోషల్ అవేర్‌నెస్ అండ్ యాక్షన్ టు న్యూట్రలైజ్ న్యుమోనియా కార్యక్రమం ముఖ్య ఉద్దేశం చిన్నపిల్లలలో నిమోనియా రాకుండా చేయడం వారికి తగిన సమయంలో టీకాలను అందించడం అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా న్యుమోనియా మరణాలను తగ్గించి పిల్లల బాల్యాన్ని కాపాడి వారి మంచి భవిష్యత్తుకు పునాది వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం నవంబర్ నుండి ఫిబ్రవరి వరకు జరుగుతుందని, ప్రజలలో అవగాహన పెంచడం, లక్షణాలను ముందస్తుగా గుర్తించడం మరియు న్యుమోకాకల్ టీకా యొక్క ప్రాముఖ్యతతో సహా సకాలంలో వైద్య జోక్యాన్ని ప్రోత్సహించడంపై వైద్య ఆరోగ్య శాఖ వారు దృష్టి పెడతారన్నారు. ఈ కార్యక్రమంలక్ష్యం.. 2025 నాటికి బాల్య న్యుమోనియా మరణాలను 1,000 సజీవ జననాలకు 3 కంటే తక్కువకు తగ్గించడం అన్నారు. "న్యుమోనియా నహీ, తో బచ్‌పన్ సాహి" అనే ట్యాగ్‌లైన్ తో కూడిన పోస్టర్ ద్వారా న్యూమోనియా పై ప్రజల్లో అవగాహన పెంచి కేంద్ర ప్రభుత్వం ప్రవేశించిన లక్ష్యాలను చేరుకోవాలని డిఆర్ఓ ఇమ్యునైజేషన్ శాఖ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ శాఖ అధికారి ఉషశ్రీ ఆ శాఖ సిబ్బంది కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండల టిడిపి కార్యాలయం ప్రారంభం

చిన్నమండెం నవంబర్ 13 ప్రభాతవార్త:

చిన్నమండెం టౌన్‌లో మండల అధ్యక్షులు ముగిరెడ్డప్ప ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయంను గురువారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సతీమణి హరితమ్మ, వారి సోదరుడు టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి. మరియు పాలఎకరి చైర్మన్ నాగేశ్వర్ నాయుడు ఏపీఐఐసి డైరెక్టర్ కొండా భాస్కర్ రెడ్డి చిన్నమండెం మండల అధ్యక్షుడు మూగి రెడ్డప్ప, మరియు మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రికి గజమాలతో, బాణ సంచాలతో ఘన స్వాగతం పలికారు.

డ్రగ్స్ వాడడం వల్ల జీవితాలు నాశనం

లక్కిరెడ్డిపల్లి; నవంబర్ 13, ప్రభాతవార్త

డ్రగ్స్ వాడ వల్ల జీవితాలు నాశనం అవుతాయని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వరాల రమేష్ పేర్కొన్నారు నేషనల్ సర్వీస్ స్కీమ్ లో భాగంగా ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు చే ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో చౌటపల్లిను దత్తకు తీసుకున్నారు. ఈ సందర్భంగా చౌటపల్లిలో మానవహారం నిర్వహించి ప్రతి ఇంటికి తిరిగి యాంటీ డ్రగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వరాల రమేష్ మాట్లాడుతూ ముఖ్యంగా డ్రగ్స్ గంజాయి పొగాకు సారాయి వంటి మారకద్రవ్యాల తాగడం వలన క్యాన్సర్ నోటి పుండ్లు జీర్ణాశయం పుండ్లు క్యాన్సర్ ఊపిరితిత్తులు వంటి వ్యాధులు వస్తాయని దీంతోపాటు పక్షపాతం కూడా వస్తుందన్నారు. ఎవరైనా డ్రగ్స్ అక్రమంగా విక్రయిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి కాల్ చేయాలని ఆయన తెలియజేశారు. యువత కూడా డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. బాగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వాలంటీర్స్ పాల్గొన్నారు.

మున్సిపాలిటిని సందర్శించిన ట్రైనీ ఐపిఎస్‌లు

మదనపల్లె, నవంబర్ 13 ప్రభాతవార్త :

జిల్లాలోనే సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటిగా ఉన్న మదనపల్లె మున్సిపాలిటిని గురువారం ఉదయం ముస్సోరీలో శిక్షణ పొందుతున్న ఆరుగురు ట్రైనీ ఐఏఎస్‌లు హరిప్రసాద్, పోతురాజు, ప్రటీవలామ, అశీస్‌శర్మ, విభోర్ భరద్వాజ్, క్రిష్ణ, ఆనంద్ ప్యారీలాల్‌లు సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో అన్నిశాఖలకు సంబంధించి పరిపాలన విధానం మున్సిపల్ కమీషన్ ప్రమీల ద్వారా అడిగి తెలుసుకొన్నారు. ప్రధానంగా రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, ఇంజనీరింగ్, మరణ, జనన దృవీకరణ పత్రాలు మంజూరు గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకొన్నారు. క్షేత్రస్థాయిలో జరిగే పనుల గురించి కూడా అడిగి తెలుసుకొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో విభాగాదిపతులతో మరిన్ని వివరాలు అడిగి తెలుసుకొన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో కమీషనర్, మున్సిపల్ ఉద్యోగులతో కలసి వారు ఫోటో దిగారు.

హరిత గ్రామంపై శిక్షణ కార్యక్రమం

పెండ్లిమర్రి, నవంబరు 13, ప్రభాతవార్త:

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో భాగంగా గురువారం థీమ్ 5 పరిశుభ్రమైన మరియు హరిత గ్రామం గురించి జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటీవ్ అధికారి మరియు ప్రిన్సిపల్ డి.పి.ఆర్.సి శ్రీమతి ఓబులమ్మ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం జరిపించడం జరిగింది. అలాగే ఎస్‌డబ్ల్యూపీసీ యొక్క నిర్వహణ గురించి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి టీఓటీ నాగేశ్వరరావు, ఎంపీడీవో బీవీ జగన్‌మోహన్‌రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో బి.రామసుబ్బారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు హాజరై ఈ శిక్షణ తరగతులను జయప్రదం చేయడం జరిగింది.

మార్కెట్‌యార్డు పాలకవర్గం ప్రమాణస్వీకారం

మార్కెట్‌యార్డు అభివృద్ధే ప్రధాన లక్ష్యం : ఛైర్మెన్ శివరామ్

ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యం

మదనపల్లె, నవంబర్ 13 ప్రభాతవార్త :

మదనపల్లె వ్యవసాయ మార్కెట్‌యార్డు నూతన ఛైర్మెన్ జంగాల శివరామ్, వైస్ ఛైర్మెన్ రామిశెట్టి ఆంజినేయులు, పాలకవర్గం కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం గురువారం అట్టహాసంగా జరిగింది. రాష్ట్ర మంత్రులు నాదేళ్ళ మనోహర్, సత్యకుమార్‌యాదవ్, మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే షాజహాన్‌బాషాల సమక్షంలో సెక్రటరీ జగదీష్ పాలకవర్గ సభ్యులను ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఛైర్మెన్ జంగాల శివరామ్ మాట్లాడుతూ మార్కెట్‌యార్డు అభివృద్ధే ప్రధాన లక్ష్యం అన్నారు. ఆసియా ఖండంలోనే పెద్ద మార్కెట్‌గా పేరుపొందిన మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డును మరింత అభివృద్ధి చేసి రైతులకు అన్ని సౌకార్యలు కల్పించి గిట్టుబాటు ధరలు కూడా కల్పిస్తామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సూచనలతో రైతులకు అన్ని విధాల కృషి చేస్తామన్నారు. కూటమి పాలనలో రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి, రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, కమిటీ సభ్యులు చల్లబాబు, సుబ్రమణ్యంరెడ్డి, బర్నేపల్లి రవికుమార్ సంధ్యారాణి, లక్ష్మీపతి, ద్యానస్ రెడ్డప్ప, మున్నానాయక్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవు

బద్వేలు అర్బన్, నవంబర్ 13 (ప్రభాతవార్త):

బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే వారు ఎంతటి వారైనా వారిపైచర్యలు తప్పవని బద్వేలు ఎంపీడీవో మల్లీశ్వరి పేర్కొన్నారు. గురువారం బాల్యవివాహ నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల గురించి వివరించడం జరిగింది .ఇందులో భాగంగా 18 ఏళ్ల నిండని అమ్మాయి లేదా21 ఏళ్ల నిండని అబ్బాయి పెళ్లి చేసుకుంటే ఆ వివాహం చట్టపరంగా చెల్లదన్నారు. మరియు కోర్టు ద్వారా రద్దుచేయబడుతుందన్నారు. అలాగేసెక్షన్ 9,10,11ల ప్రకారం బాల్య వివాహం జరిపినా ప్రోత్సహించిన పెద్దలకు 2 సంవత్సరాల జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అనంతరం సీడీపీవో శ్రీదేవి మాట్లాడుతూ బాలికల జననం యొక్క ప్రాముఖ్య బా లల రక్షణ మరియు పిల్లలపై లైంగిక నేరాల నిరోధక చట్టాల గురించి తెలిపారు. శిశు గృహ మేనేజర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు కుటుంబ ఆధారిత సంరక్షణ అందించడమే ధ్యేయంగా భావించి దత్తత అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దత్తత అనేది ఒక వరం లాంటిదని దీనిని దంపతుల కోరిక మేరకు పెద్దత కార్యక్రమం ద్వారా బిడ్డలు పొందే వరాన్ని ప్రభుత్వం అందించడం చాలా సంతోషకరమని తెలిపారు.పలువురు ఐసీడీఎస్ అధికారులు తదితరులు పాల్గొని చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

కురబలకోటలో చత్తీష్‌గడ్ అధికారుల పర్యటన

ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్న చత్తీష్‌గడ్ బృందం

కురబలకోట, నవంబర్ 13 ప్రభాతవార్త :

కురబలకోట మండలంలో జరిగిన మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ పనులను గురువారం చత్తీష్‌గడ్ అధికారులు బృందం పరిశీలించింది. చత్తీష్‌గడ్ పంచాయితీరాజ్ జాయింట్ కమీషనర్ రాందానశ్రీవాస్ బృందం ఈ పనులను పరిశీలించారు. మండలంలోని కడపక్రాస్ పంచాయితీ పరిధిలో మల్లయ్య నిర్మించిన గోకులషెడ్లును పరిశీలించారు.మోడల్‌స్కూల్‌లో ఏర్పాటు చేసిన రూప్ టాప్ వాటర్ హార్వస్టింగ్ నిర్మాణాన్ని, కస్తూరిబా స్కూల్‌లోని రీచార్జ్‌బోర్‌వెల్, పండ్లతోట పనులను, పశుగ్రాసం పనులను పరిశీలించి రైతులతో మాట్లాడారు. కురబలకోటలోని చెత్తసంపద కేంద్రాన్ని సందర్శించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకొన్నారు. ఈ బృందలో పంచాయితీరాజ్, ఉపాధిహామీ అధికారులు స్వాపనిల్ గానావీర్ నరేంద్రయాదవ్, అంకితకుమార్, జగదీశ్వరాపాటిల్, ఎంపిడిఓ గంగయ్య, ఏపిడి నందకుమార్‌రెడ్డి, డిప్యూటిఎంపిడిఓ అశ్విని, ఏపిఓ సుబ్రమణ్యం, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు ఏపి ఎన్జివో ఎన్నిక ఏకగ్రీవం..

ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 13, ప్రభాత వార్త

ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షలు శ్రీనివాసులు ప్రొద్దుటూరు ఎన్నికలు అధికారిగా బాలపుల్లయ్య, సహాయ ఎన్నికల అధికారిగా పద్మనాభరావు, పరిశీలకులు గా నిత్య పూజయ్యల ఆధ్వర్యంలో గురువారం ప్రొద్దుటూరు ఏపీ ఎన్జీవో హోం ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారి బాలపుల్లయ్య మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఏపీ యన్జివో అసోసియేషన్‌కు 18పోస్టులకుగాను ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలు అయినందువల్ల మొత్తం సంఘ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షలు వై. ప్రసాద్ యాదవ్, కార్యదర్శి నిత్య పూజయ్య, పాల్గొన్ని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షలు బి శ్రీ నివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ తమ రాష్ట్ర అధ్యక్షలు ఆల పర్తి విద్యా సాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివి రమణ ఆధ్వర్యంలో ఉద్యగుల డిమాండ్స్, జిపీఎఫ్, ఏపీ జిఎల్ఐ, డిఏ, చైల్డ్ కేర్ లీవ్, పోలీస్ వారికి సరండర్ లీవ్, చాలా డిమాండ్స్ సాధించారాని, త్వరలో పీఆర్సి, మరియు ఇతర డిమాండ్స్ తప్పకుండా సాధిస్తారని తెలిపారు. తనకు ఎల్లవేళలా సాకారాల అందించిన సంఘ సభ్యులకు ఏపీ ఎన్జీవో ప్రొద్దుటూరు అధ్యక్షులు జె.రామసుబ్బయ్య, సహ అధ్యక్షులు అశోక్‌కుమార్, ఉపాధ్యక్షులు నాగరాజు, వరప్రసాద్, నాగార్జున, అన్వర్‌హుస్సేన్, పిఐ సంధ్యారాణి (మహిళా), సెక్రటరీ ఈ.ప్రమీల, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభంజన్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులు మధు సూదన్ రెడ్డి, నారాయణ రాజు, సుబ్బారాయుడు, రెడ్డయ్య, సుజాత (మహిళ), కోశాధికారి సదాశివయ్య, డికసిస మెంబర్లు: సాదిక్ సాహెబ్, నరసింహలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షలు కేజే రఘురామిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మైదుకూరు అధ్యక్షలు చంద్రమౌళి, కార్యదర్శి రాఘువ, పెన్షనోర్ల అధ్యక్షలు దస్తగిరిరెడ్డి, కార్యదర్శి వెంకటయ్య, అధ్యక్షలు రామ సుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షలు, ప్రధాన కార్యదర్శికి, రాష్ట్ర ఉపాధ్యక్షునికి,జిల్లా అధ్యక్షలు, కార్యదర్శికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉద్యోగులు, పెన్షనర్లు హాజరయ్యారు.

పరిశోధనకు అన్నమాచార్య యూనివర్సిటీకి కలకత్తా ఐఐఇ గ్రాండ్ ఇన్ ఎయిడ్ మంజూరు

రాజంపేట, నవంబర్ 13 ప్రభాతవార్త

రాజంపేట అన్నమాచార్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ అద్భుతమైన పరిశోధన విజయంతో మరో మైలురాయిని అందుకుంది. అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలకు ప్రతిష్ఠాత్మకమైన ది ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఐఇఐ) కోల్‌కతా 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను లక్ష రూపాయలు గ్రాంట్‌ఇన్‌ఎయిడ్ మంజూరు చేశారు. ఈ నిధులు ఐఇఐ యొక్క ఆర్ అండ్ డి ఫండింగ్ పథకంలో భాగంగా అనుమతించబడ్డాయనీ అన్నమాచార్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సాయిబాబా రెడ్డి తెలిపారు. కంబషన్ సింథసిస్ ద్వారా సిల్వర్‌డోప్ చేసిన అకెర్మనైట్ బయోసెరామిక్ యొక్క నిర్మాణ మరియు యాంత్రిక విశ్లేషణ పరిశోధనకు గ్రాంట్ అర్హత పొందిందన్నారు.ఈ ప్రాజెక్టును ప్రధాన పరిశోధకుడిగా అంకిరెడ్డి మహేశ్వర్ రెడ్డి నడిపించగా, వెంకటేష్ వాకుచెర్ల, డా. జి. సురేష్ బాబు పరిశోధనకు మార్గనిర్దేశకులుగా వ్యవహరించరన్నారు. ఈ పరిశోధనలో సిల్వర్‌డోప్ చేసిన అకెర్మనైట్ బయోసెరామిక్స్ పై సుదీర్ఘ అధ్యయనం జరగనుంది. సహజ ఎముక నిర్మాణాన్ని అనుకరించే అత్యుత్తమ బయోకాంపాటిబిలిటీ, శక్తివంతమైన మెకానికల్ బలం, మరియు యాంటీబాక్టీరియల్ లక్షణాలు కలిగిన ఈ పదార్థాలు ఆర్థోపీడిక్ చికిత్సల్లో ఎముక పునరుద్ధరణకు గొప్ప ఉపయోగం కానున్నాయన్నారు. కంబషన్ సింథసిస్ విధానం ద్వారా ఈ పదార్థాల మైక్రోస్ట్రక్చర్, బలం, బయోక్రియాశీలతను మెరుగుపరచడం ఈ అధ్యయన లక్ష్యం అన్నారు.ఈ గ్రాంట్ మంజూరు అన్నమాచార్య విద్యాసంస్థలలో పరిశోధనాభివృద్ధిపై చూపుతున్న కట్టుబాటును, ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ, బయోమెటీరియల్స్ ,మెటీరియల్స్ సైన్స్ రంగాలలో జాతీయ ప్రాధాన్యత కలిగిన పరిశోధనలను ప్రోత్సహించే దిశగా సంస్థ తీసుకున్న ముందడుగును స్పష్టంగా తెలియజేస్తుందన్నారు. ఈ సందర్భంగా వైస్‌చాన్స్‌లర్ డా. ఈ. సాయిబాబా రెడ్డి , ఆర్ అండ్ డి డీన్ డా. ఎన్. శివ రామ రెడ్డి పరిశోధనా బృందాన్ని అభినందిస్తూ, ఈ ప్రాజెక్ట్ ద్వారా విద్యార్థులు, పరిశోధకులకు లభించనున్న ప్రయోజనాలను ప్రశంసించారు. ఏఐటిఎస్ తరపున పరిశోధనా బృందానికి అభినందనలు తెలియజేసారు.

9,వవార్డ్ ఆంజనేయనగర్‌లో

సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలి

టిడిపి ఇన్చార్జ్ ను కలిసిన ఆంజనేయ నగర్ వాసులు

రితేష్ రెడ్డికి వినతి పత్రం సమర్పిస్తున్న ఆంజనేయ నగర్ వాసులు

బద్వేల్ అర్బన్ నవంబర్ 13 ప్రభాతవార్త :

బద్వేల్ మున్సిపాలిటీ పరిధి 9,వ వార్డు ఆంజనేయ నగర్ కొలిమి వీధి సందులో డ్రైనేజీ కాలువలు లేక అనేక సంవత్సరాలుగా కొద్దిపాటి వర్షం పడిన రోడ్డుపై మురికి నీరు స్తంభించడంతో రాత్రి సమయంలో దుర్వాసనతో దోమల వ్యాప్తితో అనేక రకాల విష జ్వరాలకు గురికావలసిన పరిస్థితి అక్కడ నెలకొంది. కాలనీవాసులు గత ప్రభుత్వంలో అనేక దపాలుగా నాయకులను అధికారులను కలిసి డ్రైనేజీ,సిసి రోడ్ల కాలువలు నిర్మాణం చేపట్టాలని విన్నవించిన వినతి పత్రాలు సమర్పించిన కూడా ఆంజనేయులు నగర్లో డ్రైనేజీ కాలువలు నిర్మాణం చేయకపోవడంతో గత ప్రభుత్వం పట్ల కాలనీలోని పలువురు ప్రజలు అసంతృప్తికి గురవుతున్నారు, గురువారం ఆంజనేయ నగర్ కొలిమి వీధికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తులసి వెంకట శివ నారాయణ, దర్శి సుబ్బరాజా, దర్శి వెంకటసుబ్బయ్య, మెంటా ప్రవీణ్ కుమార్, సముద్రాల సుబ్బారావు, కుందేళ్ళ సుబ్బారాయుడు తో పాటు పలువురు కాలనీ లోని ప్రజలు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రితేష్ రెడ్డిని కలిసి వార్డులో మురికి కాలవలు సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని వారికి అందజేస్తూ వార్డులో సమస్యలను తెలియజేశారు, తక్షణమే స్పందించిన టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రితేష్ రెడ్డి ఆంజనేయ నగర్ 9,వ వార్డు కొలిమి విది సందులో త్వరలోనే డ్రైనేజీ కాలువలు, సిసి రోడ్డును కూడా త్వరలోనే మంజూరు చేస్తామన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా తాము చర్యలు తీసుకుంటామని పలువురికి హామీ ఇవ్వడంతో టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

మురికి నీటి కాలువలు ఏర్పాటు చేయాలి :

ఆంజనేయ నగర్ కొలిమి వీధి సందులో అనేక సంవత్సరాలుగా మురికి కాలువలు లేకపోవడంతో నీరంతా ఎక్కడికి అక్కడే స్తంభించి రాత్రి సమయంలో దోమల వ్యాప్తి తో ఇబ్బంది పడుతున్నాం, కొద్దిపాటి వర్షం పడిన రోడ్లపై నీరంతా స్తంభించడంతో రోడ్డుకు తగ్గుగా ఉన్న ఇండ్లలో నీరు ప్రవహిస్తున్నాయి, గృహ నిర్మాణాల బేస్ మట్టాల వద్ద నీరంతా స్తంభించడంతో ఇబ్బంది పడుతున్నాం, ఇప్పటికైనా నాయకులు స్పందించి కొలిమి వీధి సందులో డ్రైనేజీ కాలువలు సిసి రోడ్లు ఏర్పాటు చేయాలి.

- తులసి వెంకట శివ నారాయణ ఆంజనేయ నగర్ వాసి

సిసి రోడ్లు ఏర్పాటు చేయాలి :

మున్సిపాలిటీ పరిధి నెల్లూరు రోడ్ ఆంజనేయ నగర్ కొలిమి వీధి సందులో అనేక సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాం మున్సిపాలిటీకి కట్టవలసిన ఇంటి పన్ను కులాయి పన్ను సకాలంలో చెల్లిస్తున్నాం గత పది సంవత్సరాలుగా వీధిలో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు వేయాలని పలువురు అధికారులను, నాయకులను కలిసినప్పటివరకు వార్డులో అభివృద్ధి పనులు చేయడంలో పూర్తిస్థాయిలో వైఫల్యం చెందారు, కూటమి ప్రభుత్వంలో అయిన డ్రైనేజీ కాలువలు సీసీ రోడ్లు ఏర్పాట్లు చేసి ప్రజలకు మెరుగైన సేవలందించే విధంగా నాయకులు చొరవ చూపాలి.

- దర్శి సుబ్బరాజు ఆంజనేయ నగర్ వాసి

అంగరంగ వైభవంగా గౌరమ్మకు విశేష పూజలు

బద్వేల్ పెద్ద చెరువులో గౌరమ్మ నిమజ్జనం చేపట్టిన ఆర్యవైశ్య మహిళలు

బద్వేల్ అర్బన్ నవంబర్ 13 ప్రభాతవార్త :

కార్తీక మాసం పురస్కరించుకొని గురువారం గౌరమ్మకు పలు రకాల విశేష పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.బద్వేలు పట్టణంలో గత పది సంవత్సరాలుగా వాసవి, వనితా క్లబ్ ఆధ్వర్యంలో కార్తీకమాసం పురస్కరించుకుని గౌరమ్మకు అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి సెక్రటరీ వసుంధర వాసవి వనిత క్లబ్ చార్టెడ్ అధ్యక్షురాలు పత్తి హేమలత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసం పురస్కరించుకొని పలువురు మహిళలు భక్తిశ్రద్ధలతో గౌరమ్మకు వివిధ రకాల ప్రత్యేక పూజలను వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవ నిర్వహించడం జరిగిందన్నారు, ఈ సంవత్సరం కార్తీకమాసం గౌరిదేవి ఉత్సవాలు ఘనంగా నిర్వహించామని తెలిపారు.ఈ సందర్భంగా పసుపుతో తయారు చేసి గౌరిదేవిని కోలువుతీర్చి విశేష పూజలు నిర్వహించామన్నారు. ప్రతి రోజు గౌరిదేవికి దీపాలతో హారతులు పట్టారు.గౌరిదేవి అష్టోత్తరాలు పఠించి పాటలు భక్తిని చాటుకున్నారు. అనంతరం పలువురు మహిళల ఆధ్వర్యంలో గౌరమ్మకు పానకం,వడపప్పు పండ్లు నివేదన చేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు.వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో, తాలమేళాలతో, బాణసంచ నడుమ గౌరమ్మను బద్వేల్ పరిధిలోని పెద్ద చెరువులో నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షురాలు పత్తి రమాదేవి, మాజీ సెక్రటరీ చింతకుంట సుభాషిని కనుమర్లపూటి శ్రీదేవి,మదల్లపల్లె లక్ష్మీ చాటకొండు లక్ష్మి,కొప్పరపు అనిత, దొంతం శెట్టి అనిలా దేవి,కుప్పం శర్వాణి, సముద్రాల పద్మావతి యాదాళ్ల అలేఖ్య, ముచ్చర్ల సరస్వతి, కందుకూరి దీప,యాదాల్ల నలిని, పెనల సుభాషిని, చిన్ని లక్ష్మి, కొప్పర్తి పరమేశ్వరి, తోపాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

హరిహరసుతునికి పంచామృతాభిషేకాలు

రాజంపేట,నవంబర్13 ప్రభాతవార్త

రాజంపేట పట్టణం జాతీయ రహదారిపై మణికంఠ నగర్ లో వెలిసిన అయ్యప్ప ఆలయంలో గురువారం మండల పూజల్లో భాగంగా పంచామృతాభిషేకాలు వైభవంగా జరిగాయి. అయ్యప్ప భక్తులు బిక్ష దాత నారాయణ కుటుంబ సభ్యులు పంచామృత అభిషేకాల్లో పాల్గొన్నారు. ఆలయ గురుస్వామి కొండా సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్పకు శుద్ధోదక స్థానం, నెయ్యాభి శేకం,పంచామృతాభిషేకం, గంధాభిషేకం, విభూదాభిషేకం చేశారు. అనంతరం అయ్యప్ప స్వామికి ఆదంగా పూజ, అష్టోత్తర పూజ చేశారు. అయ్యప్ప భక్తులకు బిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పాల ప్రకాష్, డైరెక్టర్లు దాము ఆచారి, రమేష్ బాబు, సుధాకర్, గురుస్వాములు వెంకటరెడ్డి ,వెంకట సుబ్బయ్య, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామికి పూలాబిషేకం చేస్తున్న దృశ్యం

అయ్యప్ప స్వామికి గంధాభిషేకం దృశ్యం

నేటినుంచి గ్రంధాలయ వారోత్సవాలు

కురబలకోట, నవంబర్ 13 ప్రభాతవార్త :

నేటినుంచి 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను కురబలకోట గ్రంధాలయంలో శుక్రవారం ప్రారంభిస్తున్నట్లు గ్రంధాలయ అధికారి బి.చంద్రశేఖర్‌నాయక్ తెలిపారు. ఈనెల 14న గ్రంధాలయ వారోత్సవాలు ప్రారంభం, 15న పుస్తక ప్రదర్శన, 16న హైస్కూల్ విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు, 17న 7వ తరగతి విద్యార్థులకు మ్యూజికల్స్ ఛైర్స్, 18న 8, 9వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, 19న 9, 10వ తరగతి విద్యార్థులు మహిళా దినోత్సవం, 20న గ్రంధాలయ ముగింపు కార్యక్రమాల్లో బహుమతులు పంపిణీ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

ఆక్రమణలు